తరంగాలు
జాతీయ దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
17 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 319
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రేపు లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్




- అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3 వరకు స్వీకరణ
- క్రిమినల్ కేసులపై అభ్యర్థులు ప్రకటన చేయాలి

**తరంగాలు-హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం అంటే ఏప్రిల్ 18వ తేదీన విడులకానుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ వెల్లడించారు. ఆ రోజే నుంచే ఎంపీ అభ్యర్థల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు బహిరంగంగానే ప్రకటన చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పోటీ చేసే అభ్యర్థి ఖచ్చితంగా 25 -మిగతా 2 లో




# రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం

- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ
- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ

**తరంగాలు-హైదరాబాద్,**

గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ -మిగతా 2 లో



# పతంజలిపై సుప్రీం ఆగ్రహం

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో యోగా గురు రామ్‌దేవ్, పతంజలి డైరెక్టర్ బాలకృష్ణలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా మండిపడింది. కోర్టు వ్యవహారాల గురించి తెలియకపోవడానికి మీరేమీ అమాయకుల కాదని మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడు సార్లు కోర్టు ఆదేశాలను ధిక్కరించారని దుయ్యబట్టింది. మిమ్మల్ని క్షమించాలా -మిగతా 2 లో



# మోడీ హాయాంలో నిరుద్యోగ భారతం.!

- ఉద్యోగా,ఉపాధి రంగాలపై వేటు
- స్వయం సమృద్ధికి అవకాశాలు మృగ్యం

**తరంగాలు-న్యూఢిల్లీ,**

గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు -మిగతా 2 లో



# రైతులను నమ్ముకున్న కెసిఆర్

- వారిని పరామర్శిస్తూ ఎన్నికల ప్రచారం
- కెసిఆర్ షెడ్యూల్ ఖరారు చేయనున్న

**తరంగాలు-హైదరాబాద్,**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి నేరుగా వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి, వారికి -మిగతా 2 లో

# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం



- ముస్తాబైన మిథిలా స్టేడియం
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తుల రాకమేరకు సౌకర్యాల కల్పన

**తరంగాలు-భద్రాచలం,**

శ్రీరామనవమికి భద్రాచలం ముస్తాబైంది. సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా మొదలయ్యింది. బుధవారం జరుగనున్న సీతారాముల కల్యాణం కోసం మిథిలా స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి ఏటా భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసారు. ఆలయానికి రంగులు, విద్యుత్ వెలుగులతో సుందరంగా -మిగతా 2 లో

# సివిల్స్ ఫలితాలు విడుదల

-మూడో ర్యాంక్‌తో సత్తా చాటిన అనన్యారెడ్డి
-82వ ర్యాంక్ సాధించిన కౌశిక్

**తరంగాలు-హైదరాబాద్,**



యూపీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ తుది ఫలితాల్లో మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్య రెడ్డి సత్తా చాటారు. తొలి ప్రయత్నంలోనే తన అసాధారణ ప్రతిభతో మూడో ర్యాంకు సాధించారు. పదో తరగతి వరకు మహబూబ్‌నగర్ గీతం హైస్కూల్‌లో చదివిన అనన్య.. ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. ఢిల్లీలోని -మిగతా 2 లో




# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

- 8 సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం
- 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి
- కేవలం 2 సీట్లకే పరిమితం కానున్న బిఆర్ఎస్
- హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ
- ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి

2 లో

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం

(మొదటి తరువాయి)

ఎన్‌ఆర్‌ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. 'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళ్తున్నారని అన్నారు. బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అంటూ తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది.

# మోడీ హయాంలో నిరుద్యోగ భారతం.!

(మొదటి తరువాయి)

మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవంల ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి.

# రైతులను నమ్ముకున్న కెసిఆర్

(మొదటి తరువాయి)

భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. భారత రాష్ట్రసమితి అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులకు కూడా డబ్బులివ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 18వ తేదీన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరగనుంది. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారాలు అందజేయనున్నారు. ఎన్నికల ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల చెక్‌లు ఇవ్వనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ఎన్నికల ఖర్చును సమకూర్చారు. అనంతరం పార్టీ నేతలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఏపీ సీఎం జగన్ కూడా బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మారాయి. మెరుగైన ఓట్లు, సీట్లు సాధించకపోతే బీఆర్ఎస్ స్థానాన్ని ఆక్రమించుకోవడానికి బీజేపీ రెడీగా ఉంది. బీఆర్ఎస్ పార్టీకి ఒకటి, రెండు సీట్లు కూడా రావని బీజేపీ, కాంగ్రెస్ నేతలు సవాళ్లు చేస్తున్నారు. పార్టీ నేతలు కూడా నమ్మకం కోల్పోయి వరుసగా గుడ్ బై చెబుతున్నారు. ఇలాంటి సమయం లో పార్టీ మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డాల్సి ఉంది. ఇప్పటికే పార్టీని అనేక రకాల సమస్యలు చుట్టుముట్టాయి. కేసీఆర్ తుంటి గాయం కారణంగా ప్రచారం నిర్వహించడం కూడా సమస్యగా మారింది. అయినా బస్సు యాత్ర చేయాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారు.మరోవైపు పార్టీ నేతలంతా తమ శక్తివంచన లేకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో పాటు సీనియర్ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సీట్లలో భారీ మెజార్టీ వచ్చిందని.. ఆయా స్థానాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి స్థానాలను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపోతే కేసీఆర్ కీలక అంశాలపై స్పందించడం లేదు. కాళేశ్వరం కుంగిపోవడం.. ఫోన్ ట్యాపింగ్ అంశాలపై తాను టీవీల్లో కూర్చుని ప్రజలకు అన్నీ చెబుతానన్నారు. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. కవిత అరెస్టుపైనా ఆయన స్పందించలేదు. వీటన్నింటిపై బస్సు యాత్రలో మాట్లాడతారన్న అభిప్రాయం వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత కాళేశ్వరం, అప్పులు, అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేపట్టింది.

# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

- 8 సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం
- 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి
- కేవలం 2 సీట్లకే పరిమతం కానున్న బిఆర్ఎస్
- హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ
- ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ వెల్లడి




తరంగాలు-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీలకు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులంతా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫున ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెఇటిరా÷– తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తు న్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది. తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని విశ్లేషించింది. హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ - సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడ నున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్-2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల పక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.

# 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటి తరువాయి)

ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. అయితే నామినేషన్లు దాఖలుకు సమయం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు అయిదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలపాలన్నారు. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో కేవలం 45 శాతం మేరే ఓటింగ్ జరిగిందని గుర్తు చేశారు. సారి ఆ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు హాజరుకాకుంటే ఎఫ్ఐఆర్ బుక్ చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులను ఆయన హెచ్చరించారు. ఎన్నికల శిక్షణ కోసం 23 వేల మందిని పిలిస్తే. వారిలో 3, 700 మంది శిక్షణకు హాజరుకాలేదన్నారు. మరోవైపు బోగస్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆ క్రమంలో భారత ఎన్నికల సంఘానికి నివేదిక సైతం ఇప్పటికే పంపామన్నారు. మరణించిన వారి పేర ఉన్న 30 వేల ఓట్లు, లక్ష షిఫ్టెడ్ ఓట్లతోపాటు 2 లక్షలకు పైగా ఉన్న నకిలీ ఓట్లను తొలగించినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వివరించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 45లక్షల 70 వేల ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే జిల్లా పరిధిలో 1,675 ప్రాంతాల్లో 3,986 పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని లిక్కర్ ఔట్ లెట్స్‌లో సీసీ టీవీ కెమెరాలున్నట్లు వివరించారు. ఎన్నికల వేళ ఏమైనా ఫిర్యాదులు చేయాలంటే.. 1950 నెంబరికి కానీ లేకుంటే 1800 599 2999 నంబర్లకు కాల్ చేయవచ్చునని జిల్లా ప్రజలకు ఆయన సూచించారు. అలా కాకుంటే సి విజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాధు చేయవచ్చునన్నారు.అయితే ఎన్నికల నగరా మోగిన నాటి నుంచి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన తనిఖీల్లో రూ. 16 కోట్లు సీజ్ చేయగా.. అందులో రూ.14 కోట్లు నగదు ఉందని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు ఎంసీసీ కేసులు 3 నమోదు కాగా... 265 మందిని కోడ్ ఉల్లంఘన కింద అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు.

# పతంజలిపై సుప్రీం ఆగ్రహం

(మొదటి తరువాయి)

వద్దా అని ఇంకా నిర్ణయించుకోలేదని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఎ. అమానుల్లాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. 'యోగా'కు మీరు అందించిన సహకారం మరువలేనిదని, అయితే వారి వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయుర్వేద ప్రయోజనాలను గురించి వివరించేందుకు ఇతర వైద్య వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. చట్టం అందరికీ ఒకటేనని జస్టిస్ అమానుల్లా పేర్కొన్నారు. వారంరోజుల్లోగా క్షమాపణలు తెలుపుతూ బహిరంగ ప్రకటన విడుదల చేయాలని కోర్టు హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 23కి వాయిదావేసింది. బహిరంగ క్షమాపణలు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని యోగా గురు రామ్‌దేవ్, పతంజలి డైరెక్టర్ బాలకృష్ణలు సుప్రీంకోర్టుకు తెలిపారు. పంతజలి సహ వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, ఆ సంస్థ సిఇఒ బాలకృష్ణ క్షమాపణలను తిరస్కరిస్తూ.. గత వారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కోర్టు చర్యలకు సిద్ధం కావాలని ఆదేశించింది. క్షమాపణ కాగితంపై మాత్రమే ఉందని, కానీ వారి యథావిథిగా వ్యవహరిస్తున్నారని మండిపడింది. కోర్టు చర్యల నుండి తప్పించుకునేందుకు కేవలం ఆత్మరక్షణ కోసమే క్షమాపణలు చెప్పారని మండిపడింది. 'క్యూర్ ఫర్ కొవిడ్' ప్రకటనలపై చర్యలు తీసుకోని ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది.

# సివిల్స్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

మెరిండా హౌస్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు. యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాలు వచ్చేశాయ్.. తెలుగు అమ్మాయికి మూడో ర్యాంకు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. 'సివిల్స్' పరీక్ష ఎంతో కఠినంతో కూడినది. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో ఎదురయ్యే కఠిన సవాళ్లను ఎదుర్కొని నిలవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటిది తొలి ప్రయత్నంలోనే కోచింగ్ కూడా తీసుకోకుండా దాదాపు సొంత ప్రిపరేషన్‌తోనే సివిల్స్‌లో జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో భళా అనిపించారు అనన్య రెడ్డి. ఈ సందర్భంగా అనన్యారెడ్డి మాట్లాడుతూ..అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం మాది. ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌస్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. ఇక డిగ్రీ చదువుతున్న సమయంలోనే సివిల్స్ మీద దృష్టి సారించాను. దీంతో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివాను. ఆంథ్రోపాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. ఇందుకు హైదరాబాద్‌లోనే కోచింగ్ తీసుకుని పకడ్బందీగా చదివాను. అయితే ఈ ఫలితాల్లో మూడో ర్యాంకు వస్తదని ఊహించలేదు అని అనన్య రెడ్డి తెలిపారు. సామాజిక సేవ చేయాలనే తపన తనలో చిన్నపట్నుంచే ఉందన్నారు. ఈ క్రమంలోనే సివిల్స్‌పై దృష్టి సారించి సాధించాను. తమ కుటుంబంలో సివిల్స్ సాధించిన తొలి అమ్మాయిని తానేనని చెప్పారు. నాన్న సెల్ఫ్ ఎంప్లాయ్ కాగా అమ్మ గృహిణి అని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తర్వాత సివిల్స్‌కు ఎంపిక అవుతానని భావించినప్పటికీ.. మూడో ర్యాంకు వస్తుందని మాత్రం అస్సలు అనుకోలేదని ఆమె చెప్పారు. సొంత ప్రణాళికతోనే రోజుకు 12 నుంచి 14 గంటల పాటు చదివినట్లు తెలిపారు. చిన్నప్పటినుంచే సమాజానికి సేవ చేయాలన్న కోరికతోనే సివిల్స్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. సివిల్స్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా క్యాప్ జెమినీలో ఉద్యోగం వదులుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అయిన కౌశిక్.. తొలి ప్రయత్నంలోనే 82వ ర్యాంకుతో సత్తా చాటారు.

# భద్రాద్రిలో నేడు సీతారామ కళ్యాణం

(మొదటి తరువాయి)

తీర్చిదిద్దుతున్నారు. ఆలయ పంచవటిలో ఉన్న సీతారాములు, లక్ష్మణ, రావణాసురుడు విగ్రహాలకు రంగులు వేశారు. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరగనుంది. భద్రాచలం ప్రాంతానికి చెందిన రామాయణ గాథ ఎంతో విశిష్టమైంది. భద్రాచల రాముడిని భోగా రాముడని, దుమ్ముగూడెం రాముడిని ఆత్మ రాముడని, పర్ణశాల రాముడిని శ్లోక రాముడిగా రామాయణంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయితే పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతారాముల వారు 14 ఏళ్లు అజ్ఞాతవాసం చేశారనే ఉద్దేశంతో భక్తులు ఈ ప్రాంతాన్ని చూసేందుకు ఆసక్తి చూపుతారు. గోదావరి నదీ తీరాన పర్ణశాల వద్ద పంచవటి, నారచీరల ప్రాంతం పర్ణశాల చరిత్రకు సేజీవ సాక్షులుగా మిగిలాయి. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రం సీతారాముల కల్యాణానికి ఎంతో సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం రామయ్యను దర్శించుకున్న ప్రతి భక్తుడు పర్ణశాల రామయ్యను దర్శించుకొని పరవశించిపోతుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేసింది.శ్రీరామ నవమి రోజు సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు చలువ పందిళ్లు వేశారు. స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించేందుకు మొత్తం 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు.

# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామం ఎర్ర కాలువ తండాకు చెందిన తేజావత్ నరసింహ తండ్రి హనుమ వయసు 35 సంవత్సరాలు కులం లంబాడా వృత్తి కూలీ అనునాతన గత సంవత్సర కాలం నుండి భార్యతో సంసార విషయంలో గొడవలు అయ్యి పెద్దమనుషుల సమక్షంలో గుడి కాగితాలు తీసుకొని విడిగా ఉంటుండగా తేజావత్ నరసింహ కు తన భార్య పిల్లలకు దూరంగా ఉంటున్నారని మానసికంగా బాధపడుతూ తేదీ 16-4- 224 ఉదయం సుమారు 9గం,,గంటలకు మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులో గల బాలాజీ నగర్ టౌన్ షిప్ లో ఒక చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. ఇట్టి విషయమై అతని తల్లి తేజవతి లాలి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయుచున్నాము.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరిక.**
**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి.**



**తరంగాలు/పరకాల:**

పరకాల నియోజకవర్గంలో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీలో వందల నుండి వేల సంఖ్యలో వివిధ పార్టీల నుండి చేరుతున్నారు. మంగళవారం రోజు నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు భాష బోయిన ఐలయ్య, బాల్నె రఘుపతి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇంటి రమణారెడ్డి, ఇంటి రాజిరెడ్డి, పిల్లల రవీందర్ తోపాటు 50 మంది బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, వివిధ కుల సంఘాలు, యూత్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హనుమకొండ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్ల మనహార్రావు, దర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, పెద్దబోయిన రవీందర్, నారగాని ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి కుమారస్వామి, వీరేషం, పాలడుగుల జైపాల్, యాదండ్ల ప్రశాంత్, పల్లె నారాయణ గౌడ్, గోల్కొండ కొమరయ్య, పులి సమ్మయ్య, బాషిక రమేష్, బాషిక తిరుపతి, మోటం కోటయ్య, బాషబోయిన కుమారస్వామి, గుండెబోయిన రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాకు న్యాయం చేయండి

**-ఖమ్మం నాలుగవ డివిజన్ బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి షేక్ వలి**
**-మద్దిశెట్టి అజయ్ బాబు నాయకత్వంలో ప్రెస్ మీట్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నగరంలో స్థానిక ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటి మేయర్ భర్త బెదిరింపుల బాధితుడు 4వ డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ తాను ప్రభుత్వ అనుమతులతో టెండర్ ప్రకారం మున్సిపాలిటి పరిధిలో 2023 లో లీగల్ గానే నేను షాపు పొందితే ఆనాడు బి.ఆర్.ఎస్. పార్టీలో కొనసాగిన డిప్యూటి మేయర్ భర్త నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, తనపై అక్కస్సుతో నాకు వచ్చిన మున్సిపల్ షాపును కావాలనే దురుద్దేశంతో కక్ష్యపూరితంగా నా షాపును క్యాన్సిల్ చేయించినని , నన్ను బెదిరిస్తూ , తనను వచ్చి కలవాలని , కలవకపోతే మరోలా ఉంటుంది ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతూ , నాపై దూషపదజాలాలు వాడిన ఖమ్మం డిప్యూటి మేయర్ భర్తపై చర్యలు తీసుకోవాలని , బి.ఆర్. ఎస్. పార్టీ ఖమ్మం 4వ డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ వలి ప్రభుత్వాన్ని కోరారు . తాను వాణిజ్య సముదాయాల భవనాలకు సైన్బోర్డ్స్, స్టీల్ లెటర్స్ వృత్తిని ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్నానని , ఈ నేపథ్యంలో ఆనాటి బి. ఆర్.ఎస్. పార్టీ హయాంలో 2023 లో మున్సిపాలిటి పరిధిలో గల షాపును టెండర్ల ప్రకారం తాను అధికారికంగా , లీగల్గా షాపును పొందానని , అయితే నాపై కక్ష్యపూరితంగా అక్కస్సుతో , ప్రస్తుత ఖమ్మం డిప్యూటి మేయర్ భర్త నాకు షాపు దక్కకుండా చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు . తాను అధికారికంగా పొందిన షాపుపై తన అధికార పార్టీ జులుంను నాపై ప్రదర్శిస్తూ తనను కలవాలని ,తన డివిజన్లో షాపు వచ్చినందుకు ఆయనను ప్రదక్షిణలు చేసుకోవాలని , కలవకపోతే , ఆయనను అయ్యా , అప్ప అని బ్రతిమిలాడుకోకపోతే నీ అంతు చూస్తానని , చరవాణిలో తనను బెదిరించారని ఆరోపించారు . కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ ఈ నాయకులులా లేరని ,సమాన సామాజిక వర్గం అయినప్పటికి కక్ష్యపూరిత ధోరణి తమపై వ్యవహరిస్తున్నందుకు బాధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తాను అనధికారికంగా మున్సిపాలిటి పరిధిలో షాపును పొందితే డిప్యూటి మేయర్ భర్త నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, నేను సిద్ధంగా ఉన్నానని , అయినా కూడా భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలా ? లేదా ? వీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగ ప్రకారంగా నడవాలా ? అనేది సందేహంగా మారిందని, ప్రభుత్వపరంగా, లీగల్ గా వచ్చిన నా షాపు నాకు దక్కకుండా కుట్రపన్నుతున్న డిప్యూటి మేయర్ భర్త బెదిరింపుల నుండి నన్ను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.విలేకర్ల సమావేశంలో చరణ్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లు నేరుగా వచ్చి చేసుకోవచ్చు

**-డాక్యుమెంట్ రైటర్ లు అవసరం లేదు**
**-లబ్ధిదారుడే నేరుగా డాక్యుమెంట్ రాసుకోవచ్చు.. వైరా సబ్ రిజిస్టార్ కరుణ**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**

వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు నేరుగా రిజిస్టర్ కార్యాలయం సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మధ్యలో ఎలాంటి డాక్యుమెంట్ రైటర్ ను ఆశ్రయించవలసిన అవసరం లేదని వైరా సబ్ రిజిస్టర్ కరుణ తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కరుణ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ అయిన అవి నేరుగా చేసుకునే విధంగా అవకాశం ఉందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యలో ఎవరినో నమ్మి ఎవరు వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదని నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి ఏ విధంగా చేయాలి అని రిజిస్టర్ కార్యాలయంలో అడిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ చేయవలసిన అవసరం లేదని ఎలాంటి వ్యక్తులు మీ వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ సంబంధించి మాయ మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేయాలని చూస్తే వారి వివరాలు నేరుగా మాకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రజల ముఖ్యంగా గమనించవలసింది సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించి మేము అన్ని పనులు చేస్తాము డాక్యుమెంటేషన్ మేమే చేయాలి అని ఎవరైనా చెప్పినా అలాంటి వారి మాటలు నమ్మొద్దనీ అన్నారు. మిమ్మల్ని మోసం చేయాలని చూసే ప్రతి ఒక్కరు మీద కేసు ఫైల్ చేస్తామని సబ్ రిజిస్టర్ అరుణ హామీ ఇచ్చారు.

# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ నాది

**-బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తల్లాడ**

గత పాలకులు అభివృద్ధిని విస్మరించి వెనుకబాటుకు కారణమయ్యారని, తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి పూచీ తనదని ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లాడ మండలం, బాలపేట్, అన్నారుగూడెం, బిల్లుపాడు గ్రామాలలో అయన మంగళవారం పర్యటించి ప్రసంగించారు.

బాలపేట్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలను కలిసి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అన్నారుగూడెం చేరుకున్నప్పుడు ప్రజలు డప్పుచప్పుళ్లతో, కళాకారుల కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ- గత ఎన్నికల్లో అన్ని పార్టీలకూ అవకాశం ఇచ్చిన ఓటర్లు మోసపోయారని, వచ్చే ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే జిల్లాకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బిల్లుపాడు గ్రామస్థులతో మాట్లాడుతూ- అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను సాకారం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీ అని, మరో సారి బీజేపీకి అవకాశం ఇస్తే వచ్చే అయిదు సంవత్సరాలలో చేసే గణనీయమైన అభివృద్ధి సాధించి భారత్ ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతారని అన్నారు.సత్తుపల్లి అసెంబ్లీ గుమ్మం తల్లాడలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పర్యవేక్షణలో మండల అధ్యక్షులు ఆపద రామారావు నాయకత్వంలో పర్యటన మొదలయ్యింది. వీరితో పాటు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజ్లుతో కలిసి మల్లారం గ్రామంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు, గ్రామంలో జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల మధు, చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై మూడు జిల్లాల కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**




ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన పూర్వ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్ష లో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 115 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 83600 పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు, ఇందులో 50513 మంది పురుషులు, 33083 మంది మహిళలు, 4గురు ట్రాన్సజెండర్లు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండుకోట్ల ఉద్యోగాల మాట ఏమయ్యింది

**-మేనిఫెస్టోలతో మభ్య పెడుతున్న బిజెపి**
**-మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్**



**తరంగాలు-హైదరాబాద్,**
మ్యానిఫెస్టోలో చెప్పిందే చెబుతూ బీజేపీ ప్రజల్ని మభ్యపెడు తున్నదని, ఈ పదేళ్లలో బీజేపీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రశ్నించే వాళ్లను అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను తెలంగాణలో బొందపెట్టాలన్నారు. 18 సంవత్సరాలు దాటినా మహిళకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆ హామీ గురించి మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి జిత్తులమారి నక్క.. జూబ్లీహిల్స్ సొసైటీలో బ్లాక్ మెయిల్ చేసి అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అయినంక కూడా ఇంకా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. తన మీద చర్యలు తీసుకోకుండా ఉండేందుకు మోదీతో చీకటి ఒప్పందం చేసుకున్నాడు. అందుకే కాంగ్రెస్ పార్టీలో బలహీన అభ్యర్థులను పెట్టాడని చెప్పారు. కేసీఆర్, బీఆర్ఎస్ పేరు లేకుండా రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదని ఎద్దేవా చేశారు. లక్షల సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. దానం నాగేందర్ జీవితాంతం పార్టీ పిరాయింపులేనని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు చిరుమల్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, యుగేంధర్ రెడ్డి పాల్గొన్నారు

# బీజేపీ గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటి ప్రచారం.



**తరంగాలు-వనపర్తి**
నాగర్ కర్నూలు పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ లి గెలుపే లక్ష్యంగా వనపర్తి అసెంబ్లీ ప్రభారీ లిమాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ లి నేడు వనపర్తి అసెంబ్లీ గాంపూర్ మండల్ మనజీ పేట్ గ్రామంలో కార్యకర్తలతో సమావేశామై నాయకలు,కార్యకర్తలతో కలిసి భరత్ గారిని భారీ మెజార్టీలో గెలిపించాలని, లిశ్రీ నరేంద్ర మోదీని మళ్లి ప్రధానిగా చేసి దేశాన్ని, ధర్మాన్ని, దేశ అభివృద్ధి, ప్రపంచానికి విశ్వ గురువుగా మార్చాలి అని, భారత్ అభివృద్ధి చెందిన దేశగా మారాలి అంటే మళ్లి ప్రధాని గా మోదీ గారు తప్పకుండ కావాలి అని తెలిపారు. సధమి మీ సేవలో కండె హరిప్రసాద్ వనపర్తి అసెంబ్లీ ప్రభారీ మాజీ జడ్పీటీసీ ఆమనగల్లు

# జోరుగా పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తరంగాలు /పరకాల:**
మంగళవారం రోజున పరకాల మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు లో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ లొ చేరిన మోతే రాజయ్య మాజీ ఎంపీటీసీ 6వ వార్డు ఎస్ సి సెల్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షుడు ఉడుత శివ, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ 6వ వార్డు అధ్యక్షుడు ముదిగొండ బిక్షపతి, ముదిగొండ రఘు, కొండపల్లి రాజు, వెంకటయ్య, కుమార్, రాజు, రాజయ్య, రాంబాబు, చందు, తిరుపతి, రాజు, నరేష్ యాదవ్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, జిల్లా నాయకులు రంజాన్ అలీ, తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**-పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్,ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం రిటర్నింగ్ అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, నూతన కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను ఆయన అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రూటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ ఫారం 26 ద్వారా సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన అన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హర్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్ అయితే), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థులని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కు పంపడంలో, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని, బందోబస్తు విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్,రాంబాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డను గెలిపించండి

**-నామ ను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపాలి**
**-ఎర్రుపాలెం మండల బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు,లింగాల కమలరాజు**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం**
సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డను పేదల కష్టాలు ఎలా ఉంటాయో కళ్లారా చూసినోడిని...అందుకే సంపాదించిన దానిలో కొంత పేదలకు పెట్టుకున్నాను...రైతు పక్షాన నిలిచి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసు కొనేలా కేంద్రంపై కొట్లాడానని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం జమలాపురంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. కాంగ్రెస్ మోసం గ్రహించిన ప్రజలు నిశ్శబ్దం తో ఉన్నారని, కసిగా పార్లమెంట్ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లి వారితో మమేకమై తన విజయానికి సమైఖ్యగా పని చేయాలని అన్నారు. మీ ఆశీర్వాదం తో రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా ప్రజల గొంతుకను బలంగా వినిపించానని చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా ఖ్యాతి గాంచి, జిల్లా ప్రజల గౌరవాన్ని మరింతగా పెంచానని చెప్పారు.




నామ అంటే ఖమ్మం జిల్లా అని, తానెక్కడున్నా జిల్లా ప్రజలే గుర్తుకు వస్తారని తెలిపారు. మీరిచ్చిన తోడ్పాటుతో మళ్లీ గెలిచి, మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి చేసిన అభివృద్ధి వివరించి, వారితో మమేకం కావాలన్నారు .ఇంకా ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వర రావు, జిల్లా నాయ కులు తాళ్లూరి జీవన్, స్థానిక జడ్పీటీసీ శీలం కవిత, ఎర్రు పాలెం సొసైటీ అధ్యక్షుడు ములుకూరి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, వైస్ ఎంపీపీ రామకోటయ్య, సీనియర్ నాయకులు మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్సభ ఎన్నికల నామినేషన్లు రేపటి నుండి ప్రారంభం

**-వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**తరంగాలు -వనపర్తి**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల నోటిఫికేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 18 న నాగర్ కర్నూలు రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందనీ, వనపర్తి జిల్లా నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నందున నామినేషన్ లు నాగర్ కర్నూలు జిల్లాలో రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు నేరుగా రిటర్నింగ్ అధికారికి గాని లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేవారు హార్డ్ కాపీలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. అఫిడవిట్ నింపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేందుకు



అభర్తులందరికి సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రచార అనుమతులు సహాయ రిటర్నింగ్ అధికారి నుండి పొందవచ్చని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ .వి.యం ల మొదటి విడత ర్యాండ మైజేశన్ సైతం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు . జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని ప్రజాప్రతినిధులను కోరారు. వనపర్తి జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి నుండి వెనాచారి, త్రినాథ్, బి.జే.పి నుండి వేంకటేశ్వర రెడ్డి, కుమార స్వామి, బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమిల్ , సిపిఎం పరమేశ్వరా చారి, యం.ఐ.యం నుండి రహీం, ఎన్నికల సెక్షన్ నుండి కిషన్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుశిక్షితులైన సైనికుల్లా సమరోత్సహంతో పని చేయాలి

-ప్రతి గుమ్మాన్ని టచ్ చేయాలి
-కార్యకర్తలే రథసారథులు
-కార్యకర్తలపై ఈగ వాలినా సహించను
-అసమర్థ కాంగ్రెస్ ను తరమాలి
-నామను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలి
-అన్నదమ్ముల్లా సమైక్యంగా పని చేద్దాం
-ఖమ్మంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ ఎస్ అభ్యర్థి నామ







**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ప్రతి కార్యకర్త సుశిక్షితులైన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి, తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ ఖమ్మం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు.బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేసుకుని, ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి,చైతన్యపర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి,అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు.కార్యకర్తలే పార్టీ రథసారథులని, వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని,వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు.కార్యకర్తలపై ఈగ వాలినా సహించేదిలేదన్నారు.అధికారం లేకపోయినా వారికి ఈ అయిదేళ్లు అండగా ఉండి,కష్టకాలంలో ఆదుకుంటానని చెప్పారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని, ఆ రెండు పార్టీల వారు తెలంగాణ ప్రయోజనాలు గురించి పట్టవని, ఏనాడు పార్లమెంట్‌లో తెలంగాణ గురించిన మాట్లాడలేదని, కానీ ఇక్కడకు వచ్చి, ఓట్లు మాత్రం అడుతున్నారని అన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు.ప్రస్తుత సమయంలో తెలంగాణ గొంతుకల్కై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని చెప్పారు. మాయ,మోసపు మాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చిన అసమర్ధ కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని నామ అన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించిన ప్రజల్లో మార్పు వచ్చిందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి,సమరోత్సాహంతో పని చేయాలన్నారు.అధికారంలో లేమని అధైర్యపడొద్దని ,అయిదేళ్లు మీకు అండగా ఉండి,ఆదుకుంటానని నామ భరోసా నింపారు.దేనికీ భయపడే ప్రసక్తే లేదని,ఇప్పుడే జైలుకు వెళ్ళి పార్టీ కార్యకర్తలను కలిసి,ధైర్యం చెప్పి వచ్చానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇక నిశ్చబ్ధాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకి దూకి,నామ విజయానికి పని చేయాలని అన్నారు. కొందరు స్వార్థంతో పార్టీని వీడిపోయినా నామ నాగేశ్వరరావు కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉండి,తనను నమ్ముకున్న ప్రజలతోనే ఉన్నారని, ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఎక్కడి వారు అక్కడ ఉవ్వెత్తున కదలి,నామకు విజయాన్ని చేకూర్చాలన్నారు.జాతిపిత లాంటి నాయకుడు కేసీఆర్ అని,రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ఇప్పుడు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని,చేసిన తప్పిదాన్ని గ్రహించి,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు నాలిక్కరుసుకుని బాధపడుతూ కసిగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కేసులకు భయపడే ప్రసక్తేలేదని, అందరం కలిసి సమైఖ్యంగా, సంఘటితంగా పని చేసి, నామ నాగేశ్వరరావును గతానికి మించిన మెజార్టీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు.నామ గెలిస్తే కేసీఆర్ సంతోషపడతారని,మనకు మంచి గౌరవం దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించి,తెలంగాణ ప్రయోజనాలు కాపాడిన నామ గెలుపు కోసం అందరం సర్వశక్తులు ఒడ్డి పని చేయాలని వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో నామ నాగేశ్వరరావును, వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయకుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్,మోతారపు సుధాకర్, పార్టీ రఘునాధపాలెం మండల అధ్యక్షులు వీరూనాయక్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, వలరాజు, రుద్రగాని శ్రీదేవి, జ్యోతిరెడ్డి, గాదె అమృత, ప్రసన్న, నాగండ్ల జ్యోతి, డోలే లక్ష్మీ, సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్, తోట ఉమారాణి, జశ్వంత్, రవి, మాటేటి అరుణ, ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల వేళ రక్తమోడిన అడవి

-ఛత్తీస్‌ఘడ్‌లో మావోలకు ఎదురుదెబ్బ
-ఎన్‌కౌంటర్‌లో 18మంది నక్సల్స్ మృతి
-భారీగా మందుగుండు, తుపాకులు స్వాధీనం

**తరంగాలు-రాయ్‌పూర్,**

లోక్‌సభ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్ అరణ్యం నెత్తురోడుతోంది.. తాజాగా.. మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. కాంకేర్ జిల్లా మాడ్ అటవీప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతిచెందారు.. ముగ్గురు జవాన్లకు గాయాలైనట్లు పేర్కొంటున్నారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది తెలిపారు. నెలరోజుల వ్యవధిలో జరిగిన ఇది ఐదవ ఎన్ కౌంటర్ కాగా, దాదాపు 10 రోజుల కిందట జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతిచెందారు. కాంకేర్ జిల్లా మావోయిస్టులకు ప్రాబల్యం ఉన్న ప్రాంతం.. లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు, భద్రతా బలగాలు కలిసి సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఈ క్రమంలో మాడ్ అటవీ ప్రాంతంలో మంగళవారం భీకర కాల్పులు జరిగాయి. పోలీసులపైకి మావోయిస్టులు కాల్పులు జరపడంతో .. వారు కూడా ఎదురుకాల్పులు జరిపారు.. ఇంకా ఎదరుకాల్పులు కొనసాగుతున్నాయని.. ఇప్పటివరకు 10 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు.. మందుగుండు సామాగ్రి, ఏకే 47, పలు తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు పేర్కొంటున్నారు.. ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతం గత నెలరోజులుగా కాల్పులతో దద్దరిల్లుతోంది. లోక్‌సభ ఎన్నికలు కావడంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులో, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోనూ ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంఖేర్ జిల్లాలోని బినగుండ అటవీప్రాంతంలో



కాల్పుల మోత మోగింది. పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం 18 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. ఇంకా ఎవరైనా ఉన్నారా అని ఎన్ కౌంటర్ జరిగిన చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. డిస్ట్రిక్ రిజర్వ్ బలగాలు ఛోటెబెటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బినగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలను చూసిన మావోయిస్టులు వారిపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. అలర్ట్ అయిన పోలీస్ ఫోర్స్ ఎదురుకాల్పులు జరిపింది. అనంతరం 18 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. ఏడు ఏకే సిరీస్ రైఫిల్స్, మూడు లైట్ మేషిన్ గన్స్ ను మావోయిస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కొర్చోలి, లేంద్ర అడవుల్లో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులు హతమయ్యారు. మరో ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారి వద్ద నుంచి ఏకే-47, ఎల్ఎంజీ ఇతరత్రా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రజా సమస్యలు పక్కనపెట్టి పార్టీలో మనగడ కోసమే వెంపర్లాడుతున్న బూర్జువ పార్టీలు

**తరంగాలు /నరసింహులపేట**

నరసింహులపేట మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాల్సినటువంటి ప్రజాప్రతినిధులు ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకొని పదవులు అనుభవిస్తున్నటువంటి ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంతాన్ని వెనకబాటు గురి చేశారు గిరిజన యూనివర్సిటీ గానీ గ్రామాలకు రవాణా సౌకర్యంగానే నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం ప్రజల బతుకులు



చిందరవందనం చేస్తున్నాయి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను మభ్యపెడుతూ డబ్బులు పంచి మద్యం పోసి ప్రజల ఓట్లను కొల్లగొట్టడం బూర్జువ పార్టీల నైజంగా మారింది దీనిని ప్రజలు తీవ్రంగా ఖండించాలని ప్రజా ఉద్యమాలు చేసి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సిపిఎం పార్టీ కెవిపిఎస్ ఉమ్మడిగా నర్సింహులపేట మండలం లోపల భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను తీవ్ర రూపం చేయాల్సి వస్తది కాబట్టి విద్యా వైద్యం ప్రజా సమస్యల పరిష్కారం ఏజెండగా ఉండాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందులయాకుబ్ కెవిపిఎస్ మండల అధ్యక్షులు సురేష్ సోమిరెడ్డి సర్వన్ రామాచారి యాదగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండలో ప్రచారంలో కంచర్ల వెనుకంజ

-అభ్యర్థిని మార్చే యోచనలో బిఆర్ఎస్
-తెరపైకి ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి ?



**తరంగాలు-హైదరాబాద్**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఏప్రిల్ 18న ప్రారంభమవుతుంది. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించి, ప్రచారాన్ని ప్రారంభించాయి. అయితే కాంగ్రెస్ మాత్రం ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. బీఆర్ఎస్, బీజేపీ అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా నల్గొండ ఎంపీ అభ్యర్థిని బీఆర్ఎస్ మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ తేరా చిన్నపరెడ్డిని తెరపైకి తీసుకుని వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఆధారంగా ఇక్కడి అభ్యర్థి కొంత బలహీనంగా ఉన్నారని, అభ్యర్థిని మారిస్తేనే పోటీలో ఉండగలుగుతామని బీఆర్ఎస్ భావిస్తోంది. దీంతో నల్గొండ ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించారు. ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ నిర్వహించిన సర్వేలో కృష్ణారెడ్డి వెనుకపడ్డారని తెలుస్తోంది. ఆయన ఏకంగా మూడో స్థానంలో ఉన్నారని.. ఇలా అయితే ఈ నియోజకవర్గంలో పోటీ ఇవ్వలేమని, అభ్యర్థిని మారిస్తే పోటీలో ఉండొచ్చనే ఆలోచన గులాబీ బాస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కృష్ణారెడ్డి స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తెరా చిన్నప్పరెడ్డిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థి మార్పుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.చిన్నప్పరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తారా లేదా ఇంకా ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకువస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# బిఎస్పీలో చేరనున్న మందా

-నాగర్ కర్నూలు నుంచి పోటీకి రెడీ



**తరంగాలు-నాగర్‌కర్నూల్,**

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ బిఎస్పీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. రేపు ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని మందా జగన్నాథం కలవనున్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణకు పాలాభిషేకం




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గతంలో (2021)హత్య చేసిన నిందితుడికి శిక్ష పడేలా చేసిన పి పి సత్యనారాయణకు పాలాభిషేకం చేసిన కుటుంబ సభ్యులు తేదీ. 10.07.2021 నాడు ఉదయము 5:30 గంటలకు సమయంలో రామ్ పేట గ్రామస్తుడు అలుపుల సమ్మయ్య,తన మనవడు సుప్రీత్ తో వాకింగ్ కు మైసమ్మ కుంట వద్దకు వెళ్లిన అనంతరం కళ్ళు మూసుకొని బండ పై యోగా చేస్తుండగా రాంపేట్ గ్రామస్తుడైన దాడబోయిన శంకరయ్య ఉదయం 6.30 గంటలకు పెప్పర్ స్ప్రే కొట్టి గొడ్డలి తో తలపై,చేతలపై,కాళ్లపై నరికి చంపినాడు. నిందితుడికి జీవిత ఖైదు శిక్ష తో పాటు 5000 రూపాయలు జరిమానా విధించేటట్టు చేసిన డిప్యూటీ డైరెక్టర్ ఎం. సత్యనారాయణ కు బాధిత కుటుంబ సభ్యులు పాలాభిషేకం చేసినారు అదేవిధంగా నిందితుడికి శిక్ష పడేలా సాక్షులకు మనో ధైర్యం కల్పించిన మడికొండ సి ఐ లుగా పని చేసిన ఎం.రవికుమార్,జి. వేణు,ప్రస్తుత సీఐ డి ప్రతాప్,ఎస్ ఐ లు రాజబాబు,దివ్య,కోర్టు కానిస్టేబుల్ వి రాజేష్,మడికొండ పోలీస్ వారికి ధన్యవాదాలు తెలిపినారు

# మృతుడికుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



తరంగాలు /శాయంపేట

హానుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కి.శే.జలుగురి రవీందర్ 45 సంవత్సరాలు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించగా వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు తోట పరమేశ్వర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జూపక భాస్కర్, గుర్రము రవీందర్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ బాగ్గి రమేష్, గుర్రం సుధాకర్, కుమ్మరి కుమారస్వామి, మామిడి భాస్కర్, మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమికి ఏర్పాట్లు పూర్తి....



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండ బాలసముద్రం లోని మితిలా నగర్ శ్రీ కోదండ రామాలయం ఆలయంలో బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగర వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని రామాలయం ట్రస్ట్ చైర్మన్ నామిరెడ్డి సీతారామరెడ్డి,సెక్రటరీ గంగి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీతారామ కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు చేశామన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయానికి వచ్చే భక్తులకు ఎండ తగలకుండా చల్లటి పందిరి అమర్చడంతో పాటు మంచినీరు పులిహోర వంటి ప్రసాదం భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. నగరవ్యాప్తంగా ఉన్న హైందవ సోదరులంతా పెద్ద ఎత్తున సీతారాముల కళ్యాణానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# బలరాం నాయక్ గెలుపుని రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలి

**డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్**



తరంగాలు /కురవి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీకి ఈ గెలుపును బహుమతిగా అందించాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్ ప్రజలకి యువతకి పిలుపునిచ్చారు గుగులోత్ నవీన్ మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ సున్నితంగా తిరస్కరించిన రాహుల్ గాంధీని ఈసారి భారీ మెజారిటీ అందించి ప్రధానిని చేస్తేనే దేశం అభివృద్ధి పతంలో నడుస్తుందన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కేంద్రంలో సైతం కాంగ్రెస్ ను గెలిపిస్తేనే దేశం రాష్ట్రం అభివృద్ధి వేగవంతము అవుతుందన్నారు మహిళలు విద్యార్థులు యువకులు విద్యావంతులు మేధావులు పార్టీలతీతంగా కాంగ్రెస్ అండగా నిలవాలని ఆయన కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ మెజారిటీతో మహబూబాబాద్ పార్లమెంట్ గెలిపించి చరిత్ర సృష్టించాలని మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలను ఆయన కోరారులి

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాపై ఐజీ రంగనాథ్ స్పెషల్ ఫోకస్



తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖలో జరుగుతున్న సంఘటనలపై మల్టీ జోన్ 1 ఐజి రంగనాథ్ ప్రత్యేక దృష్టి పెట్టారు.పోలీసుల పనితీరు పై వస్తున్న ఆరోపణలు తన దృష్టికి వచ్చిన వెంటనే తక్షణమే స్పందిస్తూ బాధ్యులపై శాఖ పరమైన చర్యలకు అదేశిస్తున్నారు.ఇటీవల మొగుళ్లపల్లిలో ఓ రౌడి షీటర్ జన్మదిన వేడుకలు ఠాణాలో జరుపగా వెంటనే స్పందించి సంబం ధిత ఎస్సై పై శాఖాపరమైన చర్యలు చేపట్టి ఆసిఫాబాద్ జిల్లాకి బదిలి చేశారు.తాజాగా సోమవారం మహా దేవపూర్ లో జరిగిన ఘట నపై స్పందించి సంబంధిత ఎస్సై ప్రసాద్ ను విఆర్ కు బదిలీ చేయగా,హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు.అదేవిధంగా స్టేషన్ పరిధిలో వున్న మరో 7గురిలో ఒక హెడ్ కానిస్టేబుల్ తో పాటు మరో ఆరుగురి సిబ్బంది పై బదిలి వేటు వేశారు. దీంతో జిల్లా లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిలో అలజడి మొదలైంది.ఐజి తీసుకుంటున్న శాఖ పరమైన చర్యలతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీగా సుధీర్ కుమార్ ను గెలిపించాలి

**-కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగింది.**
**-కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి.**
**-కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ఒకటే.**
**-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..**



తరంగాలు /పరకాల:

వరంగల్ పార్లమెంటు నుంచి బి.ఆర్.ఎస్. అభ్యర్థిగా పోటీ చేస్తున్న మారపెల్లి సుధీర్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ లోని వారి నివాసంలో పరకాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు బి.ఆర్.ఎస్. అభ్యర్థి మారపెల్లి సుధీర్ కుమార్ హాజరుకావడం జరిగింది. సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను మోసం చేసింది. కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగింధీ. నాలుగు నెలల రేవంత్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు, రైతులు సాగునీరందక, కరెంట్ రాక చుక్కలు చూస్తున్నారు. బి.ఆర్.ఎస్. పార్టీ శ్రేణులు సమన్వయంతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. పరకాల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలి. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి. బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. ఎంపి అభ్యర్థి సుధీర్ కుమార్ మాట్లాడుతూ. ఒక్కసారి దీవించండి మీకు అండగా ఉంటా. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు,మహిళలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియచేయాలి. కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ఒకటే. బి.ఆర్.ఎస్. పార్టీ కుటుంబసభ్యులు కలిసికట్టుగా పనిచేయాలి. కన్నతల్లి లాంటి పార్టీని మోసంచేసినవాళ్ళకు ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు నెలలు తిరగకుండానే ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మి మోసపోయామని ప్రజల్లో మార్పు మొదలైంది. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఇలాంటి పరిస్థితుల్లో ఏనాడు లేవన్నారు. పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ వస్తున్న నమ్మకం నాకుంది. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19న సీఎం రేవంత్ రెడ్డి రాక

**-అదేరోజు బలరాం నాయక్ నామినేషన్ దాఖలు**
**-లక్ష మందితో బహిరంగ సభ**
**-ఏర్పాట్లును పరిశీలించనున్న వేం నరేందర్ రెడ్డి**



తరంగాలు /మహబూబాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈనెల 19నజిల్లా కేంద్రానికి రానున్నారు. పార్లమెంట్ ఎన్నిక నేపథ్యంలో సీఎం పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా తెలిసింది. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యే, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి సోమవారం హైదరాబాదులో జిల్లా నాయకులతో సమీక్షించారు. మహబూబాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డితో పాటు కాంగ్రెస్ మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యేలు, మురళి నాయక్ రామచంద్రనాయక్ తో సీఎం పర్యటనపై చర్చించారు.

**పాలమూరు టు మానుకోట...**

ఈనెల 19వ సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మొదలు పెట్టనున్నారు. అదే రోజు ఉదయం మహబూబ్ నగర్ (పాలమూరు)లో పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు బహిరంగ సభను నిర్వహిస్తారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా మానుకోటకు రానున్నారు.అప్పటికి ఇక్కడ స్థానిక ఎమ్మెల్యేలు నాయకులతో కలిసి బలరాం నాయక్ నామినేషన్ దాఖలు చేస్తారు. అనంతరం సాయంత్రం 3 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే తొలి రోజు సభను విజయవంతం చేసేలా అందరూ కష్టపడాలని వేం నరేందర్ రెడ్డి చెప్పినట్టు తెలిసింది.

**లక్షల మందితో సభ...**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి తొలి రోజు నిర్వహించే బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మహబూబాద్ ములుగు భద్రాది కొత్తగూడెం జిల్లాలో మూడు బహిరంగ సభలు ఉండే అవకాశం ఉన్నట్టు చర్చించారు. అయితే మహబూబాబాద్ సభకు మహబూబాబాద్, డోర్నకల్,ఇల్లందు నియోజకవర్గల నుంచి లక్షకు పైగా జనాలను తరలించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా నాయకులు మంత్రులు సూచించారు. ఇందుకోసం మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.

**స్వాగతం పలికేదెలా...**

జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులుగా నియమితులైన తర్వాత తొలిసారి ఈ నెల 17న ఇక్కడికి రానున్నారు. అయితే జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితులుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి శ్రీరామనవమి ఉత్సాహాలలో పాల్గొనడంతో పాటు 19న జరిగే సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు కూడా చూస్తారు.అయితే ఆయన ఎప్పుడు జిల్లాకు వచ్చిన ఘన స్వాగతం పలకలని కాంగ్రెస్ జిల్లా నాయకులు మిత్రులు సిద్ధంగా ఉన్నారు. కనీసం 500 తక్కువ కాకుండా కార్ల కాన్వాయ్ తో జిల్లా సరిహద్దులో స్వాగతం పలుకాలని యోచిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందుకు అది సాధ్యం కాదనే చర్చ కూడా జరుగుతుంది. ఏది ఏమైనా వేం నరేందర్ రెడ్డి కి జిల్లా ప్రజలు మాత్రం ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు.

# వసంత నవరాత్రుల్లో చామంతి పుష్పాలతో అమ్మవారికి లక్ష పుష్పార్చన



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి.ఎనిమిదవ రోజు మంగళవారం కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం వసంత నవరాత్ర కల్పాన్ని అనుసరించి జరుపవలసిన విశేష పూజారాధనలు జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి లక్ష చామంతికా పుష్పాలతో (చామంతి పూలతో) అర్చన జరిపారు. లక్ష పుష్పార్చన నిర్వహణకు జరుపవలసిన పూజాధికములు నిర్వహించిన పిమ్మట బ్రహ్మోత్సవములు అందరూ అమ్మవారికి లక్ష పుష్పార్చన జరిపి వివిధములైన భోగములతో మహా నివేదన జరిపి నీరాజన మంత్ర పుష్పముల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.అష్టమి తిథికి అధిదేవత శంకరుడు మంగళవారం కూడా కావడంతో భౌమాష్టమి యోగంలో అమ్మవారికి జరుపబడే పూజకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. అమ్మవారు తనను అద్దంలో చూసుకుంటే శంకరుడి ముఖం కనబడుతుంది అని ఆగమాలు (దూర్వాస సంహితాంతర్గత సౌభాగ్య చింతామణి) చెబుతున్నాయి. అంటే శంకరుడంటే అమ్మవారికి అత్యంత ప్రీతి అని అర్థం. అందుకనే అష్టమి తిథి రోజున అమ్మవారిని భక్తులు బాగా కొలుస్తారని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేష తెలిపారు.ఈ రోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో బి.వి పాపారావు, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), ట్రస్టీ, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన పాపారావుకు ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేసిన పిమ్మట ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ఆదరణ కోల్పోయిన కాంగ్రెస్, బి అర్ యస్ పార్టీలు

**బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు శివకుమార్**



తరంగాలు /సంగెం

వరంగల్ జిల్లా,పరకాల నియోజక వర్గం, గీసుగొండ మండలం,గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచర్ల, గోపాల్ రెడ్డి నగర్, పోగుల ఆగయ్య నగర్, పోలింగ్ బూతులలో ఇంటి ఇంటింటికి తిరుగుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వుకు ఓటు ఎందుకు వేయాలో అని వివరిస్తూ డోర్ స్టిక్కర్లు అతికేస్తూ, పాంప్లెంట్ పంచుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఓటర్లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు అని అధికారంలోకి వచ్చి నీళ్లు, నిధులు, నియామకాలు ఆయన కుటుంబానికి మాత్రమే దక్కాయని అన్నారు. ఆ విధంగానే మొన్నటి ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపించిందని అన్నారు. రెండు పార్టీల డిఎన్ఏ ఒకటినని నానానికి బొమ్మ బొలుసు లాంటివని కాంగ్రెస్, బి అర్ యస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆదరణ కోల్పోయాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతుందని వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ రెండు లక్షల మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త భారతదేశ సరిహద్దు సైనికుల వలె పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామ గోని రఘుపతి, సొసైటీ డైరెక్టర్ లెంకలపల్లి స్వామి, డివిజన్ నాయకులు కునమల్ల రవి, గణిపాక స్వామి, రాధారపు మల్లికార్జున్, నమతాబాజి రామకృష్ణ, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నీ గెలిపించి మోడీ కి కానుకగా ఇవ్వాలని విస్తృతంగా ప్రచారం



**తరంగాలు-అచ్చంపేట**
అమ్రాబాద్ మండలం మున్ననూరు వెంకటేశ్వర్ల భావి కుమ్మరోని పల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ సీటు బిజెపి నీ గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనలో ప్రపంచ దేశాలు గర్వించదగా విధంగా కరోనా సమయము నుండి దేశవ్యాప్తంగా ఉచితంగా బియ్యాన్ని అందిస్తూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నటువంటి నాయకుడు నరేంద్ర మోడీ మన తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు అందించినటువంటి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తానని తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే నరేంద్ర మోడీ కి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలే కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎలిజాల శ్రీను బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ అమ్రాబాద్ పదర మండల అధ్యక్షులు గోలి రాజు కొయ్యల మల్లేష్ మాదిగ వల్య నాయక్ శాంతి బాలకృష్ణ పెరుముల ప్రసాద్ పగిడి పాల అనిల్ గణేష్ నాగరాజు శివ రాజు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**తరంగాలు-అచ్చంపేట్**
పదర మండల పార్టీ నాయకులు ఆ పార్టీ వైఖరి మరియు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ వైఖరి నచ్చక డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన వారిలో
జబ్బు వెంకటయ్య, చెక్క వెంకటయ్య, గోలి అంజయ్య, ఊషయ్య, జబ్బు పర్వతాలు, నీలం వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్న చంద్రయ్య, హల్లరాజు ,తాజా మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్, అమ్రాబాద్ మండల అధ్యక్షుడు హరినారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ అచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా

**-హిందుత్వకు అనుకూలమన్న భరోసా**
**-రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి**





**తరంగాలు-న్యూఢిల్లీ,**
త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్ల ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్ధాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

# కబ్జా కేసులో భూపాలపల్లి కౌన్సిలర్ కొత్త హరిబాబు అరెస్ట్

**-భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు.....**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**




**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి**
భూపాలపల్లి జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.కబ్జాలకు దిగితే ఎవరినైనా వదిలేది లేదని,భూ కబ్జాలకు గురైన బాధితులు తమ పరిధిలోని పోలిసు స్టేషన్ లో పిర్యాదు చేయాలని ఎస్పి పేర్కొన్నారు.సామాన్యులకు,పేద ప్రజలకు న్యాయం చేయడమే తమ అభిమతమని ఎస్పి వెల్లడించారు . భూ కబ్జాకు యత్నించిన కౌన్సిలర్ కొత్త హరిబాబును మంగళవారం భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పి తెలిపారు.భూపాలపల్లి పరిధిలోని కాసింపల్లికి చెందిన ఓ వ్యక్తికి చెందిన జామాయిల్ తోటను ధ్వంసం చేసి కాపలాదారులపై దాడి చేసి అక్రమంగా జామాయిల్ తోటలో రోడ్లు వేసి పక్కా ప్రణాళికతో బాధితుడి భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తు%శీ%డగా, బాధితుడి పిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన భూపాలపల్లి పోలీసులు,మున్సిపల్ కౌన్సిలర్ కొత్త హరిబాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభాస్థలిని పరిశీలించిన

**- మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తరంగాలు /మహబూబాబాద్**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 19న మహబూబాబాద్ పట్టణంలో జరగనున్న భారీ బహిరంగ సభకు హాజరుకానున్నారు.ఈ క్రమంలో సీఎం పాల్గొనే సభాస్థలిని మంగళవారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ,ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్, దొంతి మాధవ రెడ్డి,తెల్లం వెంకట్రావు ,మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ క్రమంలో సభా ప్రాంగణంతో పాటు హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులతో కలసి చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,ఆయా మండలాల ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాలా అభివృద్ధి పనులను జూన్ 15 వ తేదీలోగా పూర్తి చేయాలి




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ నయీమ్ నగర్ వంతెన నుండి ప్రారంభమైన నాలా అభివృద్ధి పనులను వానాకాలం ప్రారంభం నాటికి పూర్తి కావాలని, అందుకు సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండ నయీమ్ నగర్ వంతెన నుండి చేపట్టిన నాలా అభివృద్ధి పనులు కొనసాగుతుండగా వాటిపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి రెవెన్యూ,మున్సిపల్, టౌన్ ప్లానింగ్,సాగునీటి పారుదల, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాలా ఇరువైపుల కొనసాగుతున్న నిర్మాణ పనులు,దాని పరిధిలో బఫర్ జోన్ వివరాలు,ఎప్పటిలోగా నాలా అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నారు,పూడికతీత పనులు,అభివృద్ధి పనుల సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులు,పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్, నయీమ్ నగర్ వంతెన,తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నాలా అభివృద్ధికి సంబంధించిన పనులపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నాలా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడంలో అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు.నాలా అభివృద్ధి పనులను జూన్ 15వ తేదీలోగా పూర్తి కావాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్,తహసీల్దార్ విజయ్ కుమార్,జిడబ్ల్యూఎంసి ఈఈ రాజయ్య,ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు,ఈఈ ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేసీ వేణుగోపాల్ నోట,పొంగులేటి మాట

**-ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పై క్లారిటీ**
**-పార్లమెంట్ ప్రసాద్ రెడ్డి కే ఫైనల్ చేస్తూ నిర్ణయం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిపై కేసి వేణుగోపాల్ క్లారిటీ ఇచ్చారు.పొంగులేటి ప్రసాద్ రెడ్డి ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేశారు. పార్టీలో చేరే ముందు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు.... సర్వే రిపోర్ట్ ఆధారంగా తన సోదరుడు ప్రసాద్ రెడ్డి వైపు మొగ్గ చూపినట్లు కేసీ వేణుగోపాల్ ప్రకటన చేశారు.
ఖమ్మం టికెట్ పై క్లారిటీ రావడంతో కరీంనగర్, హైదరాబాద్ టికెట్ల కేటాయింపు పై సమావేశంలో జరుగుతున్న చర్చ మొదలైంది. నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేక్ కటింగ్ లకు పొంగులేటి అభిమానులు పిలుపు నిచ్చారు.

బుధవారం 17 ఏప్రిల్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

# దూసుకుపోతున్న సంయుక్త మీనన్ వరుసగా పలు చిత్రాల్లో ఆఫర్లు



తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయకుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది. ఇలా మంచి ప్రాజెక్టులతో వరసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్న సంయుక్తకి ఇప్పుడు ఇంకో పెద్ద ఆఫర్ వచ్చిందని సమాచారం. అది దక్షిణాదిలో కాదు, ఏకంగా బాలీవుడ్ నుండి వచ్చిందని సమాచారం. హిందీలో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం సంయుక్త ని ఎంపిక చేసారని ఒక టాక్ నడుస్తోంది. ఇందులో ఆమె పాత్ర చాలా బాగుంటుంది అని, అందుకనే ఆమెని ముంబై పిలిపించారని, ఆమె ఈ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళ్లిందని తెలుస్తోంది. విమానాశ్రయంలో సంయుక్త వెళుతున్న ఫోటోస్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. కేవలం ఆ హిందీ సినిమా ఖరారు చేసుకునేందుకు ముంబై వెళుతోందని, త్వరలోనే ఆ సినిమా వివరాలు సంయుక్త ప్రకటించ వచ్చని తెలుస్తోంది. ఈ హిందీ సినిమా ఖరారైతే ఇటు దక్షిణాదిలో కొనసాగిస్తున్న విజయపరంపరని ఇప్పుడు అటు హిందీలో కూడా సంయుక్త కొనసాగిస్తుందని చెపుతున్నారు.




# ఎన్నికల తరవాత అఖండ-2

## దర్శకుడు బోయపాటి వెల్లడి

బాలకృష్ణ బోయపాటి శ్రీనుకాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వేరు. వీరిద్దరి కలయికలో వచ్చిన మాస్ మసాలా కంటెంట్ 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ఆ కాంబోలో సినిమా అంటే బాలయ్య అభిమానులకు పెద్ద పండగే! 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ హిట్ జాబితాలో చేరింది. ఇప్పుడు వీరిద్దరి నెక్ట్స్ ప్రాజెక్ట్ మీద ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'అఖండ-2' కూడా ఉంటుందని బోయపాటి చెప్పారు. తాజాగా ఈ చిత్రంపై ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఇవి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని అన్నారు. ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ మొదలైనట్లు బోయపాటి సన్నిహితుల ద్వారా సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చూస్తున్నారు. శరవేగంగా దీని షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ఫస్ట్ లుక్ గ్లింప్స్.ను విడుదల చేయగా సూపర్ టాక్ వచ్చింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు.

# తెలుగులో అరంగేట్రానికి సిద్ధం?



'ప్రేమలు' చిత్రంతో యువతరం హృదయాలను దోచుకుంది మలయాళీ సోయగం మమితా బైజు. చూడముచ్చటైన రూపం, చక్కటి అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించింది. 'ప్రేమలు' తెలుగు వెర్షన్ కూడా అద్భుతమైన ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ భామకు తెలుగులో కూడా భారీ ఆఫర్లొస్తున్నాయట తాజా సమాచారం ప్రకారం విజయ్ దేవరకొండ సరసన మమితా బైజు నటించనుందని వినికిడి. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. కొద్ది మాసాల క్రితం ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. తొలుత ఈ చిత్రంలో శ్రీలీలను కథానాయికగా తీసుకున్నారు. అనివార్య కారణాల వల్ల ఆమె తప్పుకున్నట్లు తెలిసింది. ఇప్పుడా స్థానంలో మమిత బైజుని కథానాయికగా ఖరారు చేయబోతున్నారని సమాచారం.



# ప్రభాస్ సరసన

## 'ఇస్మార్ట్ శంకర్' భామ..

బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తున్న హీరో ప్రభాస్. సలార్ మూవీతో మాస్ నటవిశ్వరూపం చూపించిన ప్రభాస్.. ఇప్పుడు వరుస చిత్రాలతో వెండితెరపై సందడి చేయబోతున్నారు. డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తోన్న పాన్ ఇండియా మూవీ కల్కి షూటింగ్ చివరి దశకు చేరుకుంది. భారీ తారగణం.. భారీ బడ్జెట్?తో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు ఎక్కువే ఉన్నాయి. అమితాబ్, కమల్ హాసన్, దిశా పటానీ, దీపికా పదుకొణె వంటి స్టార్స్ అంతా కలిసి నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అలాగే ఈ సినిమానే కాకుండా అటు సైలెంట్ షూటింగ్ కంప్లీట్ చేస్తున్న మరో ప్రాజెక్ట్ రాజాసాబ్. ఈ చిత్రానికి డైరెక్టర్ మారుతీ దర్శకత్వం వహిస్తున్నారు. హార్రర్ కామెడీ జోనర్ లో వస్తోన్న ఈ మూవీలో మలయాళీ బ్యూటీ మాళవికా మోహనన్, ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొన్ని నెలలుగా వేగంగా జరుగుతుంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఒకప్పటి డార్లింగ్ కంబ్యాక్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, యాక్షన్ కాకుండా ఈసారి తనదైన కామెడీతో మరోసారి నవ్వించేందుకు రెడీ అయ్యారు ప్రభాస్. తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్?లో జరుగుతుందని.. ఈరోజు హీరోయిన్ నిధి అగర్వాల్ రాజాసాబ్ సెట్ లో అడుగుపెట్టిందని సమాచారం. ఇక ఇప్పుడు ప్రభాస్, నిధి అగర్వాల్ కాంబోలో వచ్చే సీన్స్ తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. త్వరలోనే రాజాసాబ్ అప్డేట్స్ రివీల్ చేయనున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు టాక్.



# ఓటీటీలో దుమ్మురేపుతున్న గామి

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధానపాత్రలో నటించిన 'గామి' చిత్రం జీ5 ఓటీటీలో దుమ్మురేపుతోంది. విశ్వక్ సేన్ కెరీర్‌లోనే వైవిధ్యమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం థియేటర్లలో ఘన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. విధ్యాధర్ కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 8న థియేటర్స్‌లో విడుదలై.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను రాబట్టుకున్న ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ అదే ఆదరణను రాబట్టుకుంటూ.. కేవలం 72 గంటల్లోపే 50 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్ (50 రాబట్టుకోవటం విశేషం. ఏప్రిల్ 12 నుంచి జీ5 ఓటీటీలో తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. జీ5 ఓటీటీలో ఈ చిత్రానికి వస్తున్న స్పందన చూసిన మేకర్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే .. హరిద్వార్‌లో ఉండే అఘోరా శంకర్ ఓ వింత సమస్యతో బాధపడుతుంటాడు. అందుకనే అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లడు. శంకర్‌కి ఉన్న ఈ వ్యాధికి మందు హిమాలయాల్లోని త్రివేణి సంగమం దగ్గర ఉంటుందని, ఆ ఔషధం తీసుకుంటే శంకర్ వ్యాధి నయమవుతుందని స్వామిజీ చెప్తాడు. ఈ మొక్క కూడా 35 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని.. ఆ సమయంలోనే ఆ మొక్కని తీసుకురావాలని చెప్తాడు. జాహ్నవి ఒక డాక్టర్, రీసర్చ్ కోసం అదే ఔషధం కోసం ప్రయత్నం చేస్తుంది. శంకర్‌ని ఆ హిమాలయాలకి తీసుకువెళతానంటుంది. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఒక గ్రామంలో దుర్గ అనే దేవదాసి తన కుమార్తె ఉమతో ఉంటుంది. ఆమెకు దేవదాసి నుండి తప్పించేస్తారు, కుమార్తెని దేవదాసిగా చేయాలని చూస్తారు. ఇంకోవైపు ఒక లేబరేటరీలో మనుషుల మీద వివిధ రకాలైన భయంకరమైన పరీక్షలు చేస్తూ ఉంటారు, అక్కడి నుండి ఒక అబ్బాయి తప్పించుకొని బయటపడతాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**